# రోకటి పాట

పాపమ్ము చేసుకుని బావిలో పడితేను
పై మురికియే గాని పాపాలు పోవు
చేటుకాలమట్ర శంకరుడ నీకు
ఆలి మీద పెండ్లి యెట్లాడినావు

ఊరి ముందర చేను వెయ్యబోకన్నా
ఊళ్ళోను వియ్యమ్ము చెయ్యబోకన్న
ఊరి ముందర చేను కాకుల్ల పాలు
ఊళ్ళోన వియ్యమ్ము కయ్యాల పాలు

చేను మంచిదని చెప్పబోకన్న
చెరుకన్న రాజనం పండిన్నదాక
ఆలి మంచిదని అనబోకురన్న
అదివచ్చి మనలోన అణిగిన్నదాక

అత్తింటి కోడలవు కావుగావున్నె
ఆజ్ఞసిగ్గుల్లు నీకు లేవుగావున్నె
వీపునిండా కొంగేదె ఇరువరసలేవే
మడమ తిరగబెట్టేదె మాటవాసేదె



PDF created with pdfFactory trial version www.pdffactory.com

Keywords: rOkaTi pATa, rOkali pATalu, rOkaTi pATalu, jAnapada rOkaTi pAtala sAhityam, jAnapada sAhityam



PDF created with pdfFactory trial version www.pdffactory.com